ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.21-02-2026 సమయం.19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత్, బ్రెజిల్ దేశాల మధ్య వచ్చే ఐదేళ్లలో ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 20 బిలియన్ డాలర్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలిపారు.

2. వచ్చే నెల 31వ తేదీ నాటికి దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించాలని , వచ్చే ఐదేళ్లో చొరబాటుదారులను నిరోధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు.

3. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ , విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది.

4. ఆస్ట్రేలియాలోని అడిలైడ్ ఓవల్ స్టేడియంలో జరిగిన మహిళల మూడో , చివరి టి - 20 మ్యాచ్‌లో భారత్ 17 పరుగుల తేడాతో ఆస్ట్రేలియాపై విజయం సాధించి 2-1 తేడాతో సిరీస్ ను గెలుచుకుంది.

**EVE PM-BRAZIL PREZ BILATERAL:**

న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ , బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డా సిల్వా మధ్య ఈరోజు విస్తృతస్థాయి చర్చలు జరిగాయి. వాణిజ్యం , ఇంధనం, రక్షణ, వ్యవసాయం, వాతావరణం, సాంకేతిక పరిజ్ఞానం , కృత్రిమ మేధ ,

సెమీకండక్టర్లు, కీలక ఖనిజాల వంటి రంగాలలో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం గురించి ఈ సమావేశంలో చర్చించారు. డిజిటల్ సహకారం , ఆరోగ్య రంగం , MSMEలు, మాస్ కమ్యూనికేషన్ సహా 10 రంగాలలో ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా నరేంద్రమోదీ మాట్లాడుతూ... వచ్చే ఐదేళ్లలో ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 20 బిలియన్ డాలర్లకు పెంచాలని ఇరు దేశాల నేతలు లక్ష్యంగా పెట్టుకున్నారు.

బైట్ ... ప్రధానమంత్రి నరేంద్రమోదీ

ఐక్యరాజ్యసమితి, ముఖ్యంగా భద్రతా మండలిలో తక్షణ సంస్కరణలు చేపట్టాలని ఇరువురు నేతలు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ స్థాయిలో తీవ్రవాదాన్ని నిర్మూలించేందుకు ఉమ్మడిగా పోరాడతామన్నారు. బ్రెజిల్ అధ్యక్షుడు లులా నాయకత్వంలో భారత్-బ్రెజిల్ సంబంధాలు మరింత బలపడ్డాయని తెలిపారు. లాటిన్ అమెరికాలో భారత్‌కు బ్రెజిల్ అతిపెద్ద వాణిజ్య భాగస్వామి అని పేర్కొంటూ , ఈ వాణిజ్యం కేవలం ఒప్పందం మాత్రమే కాదని, రెండు దేశాల మధ్య ఉన్న నమ్మకానికి నిదర్శనమని అన్నారు.

NSD

**PM- INDIA CHIP**

ఉత్తరప్రదేశ్ లోని యమునా ఎక్స్ ప్రెస్ వే పారిశ్రామిక అభివృద్ధి సంస్థ HCL – ఫాక్స్ కాన్ జాయింట్ వెంచర్ ప్రాజెక్టు ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ... ఈ సెమీకండక్టర్ ప్లాంట్ స్థాపన మన దేశాన్ని సాంకేతిక స్వయం సమృద్ధి దిశగా తీసుకెళ్తుందని , గ్లోబల్ చిప్ మార్కెట్‌లో భారత్ ఉనికిని చాటుతుందని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. కాగా, నోయిడాలో ఏర్పాటు కానున్న ఈ ప్లాంట్ ద్వారా ఏటా 3 కోట్ల 60 లక్షల చిప్ లను ఉత్పత్తి చేయనున్నారు.

కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ... గత 11 ఏళ్లలో ఎలక్ట్రానిక్స్ రంగంలో భారత్ పవర్ హౌస్‌గా ఎదిగిందని , ప్రస్తుతం దేశంలో 12 లక్షల కోట్ల రూపాయల విలువైన ఎలక్ట్రానిక్స్

తయారీ జరుగుతోందని తెలిపారు. కేంద్ర బడ్జెట్ 2026-27లో ఉత్తరప్రదేశ్‌కు రైల్వేల కోసం 20 వేల కోట్ల రూపాయలు కేటాయించినట్లు మంత్రి వెల్లడించారు.

NSD

**VP—CONSTITUTION**

భారత రాజ్యాంగం ప్రజలకు వారి సొంత భాషల్లో అందుబాటులో ఉన్నప్పుడే రాజ్యాంగానికి నిజమైన బలం చేకూరుతుందని ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ అన్నారు. న్యూఢిల్లీలో ఉప రాష్ట్రపతి భవన్ లో జరిగిన ఒక కార్యక్రమంలో రాజ్యాంగాన్ని గుజరాతీ, తమిళ భాషల్లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉప రాష్ట్రపతి ప్రసంగిస్తూ... సామాన్యులకు న్యాయం , రాజ్యాంగం పట్ల అవగాహన పెంచడమే ఈ అనువాదాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. దేశంలో గొప్ప శాస్త్రీయ, సాంస్కృతిక భాషల్లో గుజరాతీ, తమిళ భాషలు ఒకటని రాధాకృష్ణన్ చెప్పారు. రాజ్యాంగాన్ని ఈ భాషల్లో అందుబాటులో ఉంచడం వల్ల పౌరులు తమ హక్కులు, విధులు, ప్రజాస్వామ్య బాధ్యతలపై అవగాహన పొందుతారని తెలిపారు.

NSD

**AMIT SHAH**

వచ్చే నెల 31వ తేదీ నాటికి నక్సలిసాన్ని పూర్తిగా నిర్మూలించాలని , వచ్చే ఐదేళ్లలో చొరబాటుదారులను దేశం నుంచి నిరోధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా అన్నారు. గౌహతిలో నిర్వహించిన సిఆర్పిఎఫ్ 87వ వ్యవస్థాపక దినోత్సవ కవాతుకు అమిత్ షా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఆర్పిఎఫ్ సిబ్బంది ని ఉద్దేశించి అమిత్ షా ప్రసంగిస్తూ.. దేశానికి సిఆర్పిఎఫ్ అసమానమైన కృషి చేసిందని , నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు పి ఆర్ పి ఎఫ్ జవాన్లు , ఇతర బెటాలియన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయ న్నారు. ఈశాన్య ప్రాంతం , జమ్మూ కాశ్మీర్ మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో శాంతిని పునరుద్ధరించడంలో సిఆర్పిఎఫ్ ముఖ్య భూమిక పోషించిందని , సిఆర్పిఎఫ్ లేకుండా దేశ అంతర్గత భద్రతను ఊహించలేమని అమిత్ షా చెప్పారు. ఈ

సందర్భంగా దేశ భద్రతకు తమ ప్రాణాలు అర్పించిన సిఆర్పిఎఫ్ సిబ్బందికి అమిత్ షా నివాళులర్పించారు.

NSD

**ASSAM**

అమిత్ షా కామ్రూప్ మెట్రో జిల్లాలో kachutoli లో 260 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న పదవ అస్సా పోలీస్ బెటాలియన్ నూతన క్యాంపస్కు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆ రాష్ట్ర గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య, ముఖ్యమంత్రి హిమంత్ బిశ్వ శర్మ , కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్ జలమార్గాల శాఖ మంత్రి సర్బనంద్ సోనావాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేంద్ర మంత్రి ప్రసంగిస్తూ.... వచ్చే ఐదేళ్లలో భారతదేశానికి ... అస్సాం రాష్ట్రం పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. రాష్ట్రంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తగిన నిధులు కేటాయించిందని కూడా తెలియజేశారు. బిజెపి పాలనలోని 10 ఏళ్లలో అస్సాంలో శాంతిభద్రతల పరిస్థితి గణనీయంగా మెరుగుపడిందని హోమ్ మంత్రి చెప్పారు.

బైట్ ... అమిత్ షా

NSD

**PM-MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ , విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 131వ సంచిక. కాగా , ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్వర్క్, AIR న్యూస్ వెబ్సైట్, కేంద్ర సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెళ్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం

ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది. తిరిగి రాత్రి 8 గంటలకు తెలుగు అనువాదం పున:ప్రసారం అవుతుంది.

**NSD**

**BJP CONFERENCE**

న్యూఢిల్లీ జరిగిన ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు వద్ద ..యూత్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కొందరు నిరసన చేపట్టడంపై బిజెపి ఈరోజు కాంగ్రెస్ ను విమర్శించింది. న్యూఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో కేంద్రమంత్రి కిరణ్ రిజిజు ... యూత్ కాంగ్రెస్ కార్యకర్తల చర్యలను ఖండించారు. ఇది కేవలం తప్పు మాత్రమే కాదని దేశానికి వ్యతిరేకంగా చేసిన నేరమని అన్నారు. భారతదేశ శ్రేయస్సు , పురోగతిని కాంగ్రెస్ పార్టీ సహించుకోలేక పోతుందని విమర్శించారు. భారత దేశ ప్రగతిని ప్రపంచం అభినందిస్తున్న తరుణంలో దేశ విజయాన్ని కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేకపోతుందని అందుకే దేశ వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందని అన్నారు.

NSD

**SHG:**

మహిళా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులను అంతర్జాతీయ ప్రమాణాల స్థాయికి తీసుకెళ్లే దిశగా పలు చర్యలు చేపట్టామని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చెప్పారు . హైదరాబాద్‌లో ఈరోజు జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ... ఈ ఉత్పత్తుల మార్కెటింగ్ లో ఎదురవుతున్న సమస్యలను అధిగమించేందుకు ప్రతి జిల్లాలో సీ-మార్ట్ పేరుతో అత్యాధునిక దుకాణాలను ప్రారంభి స్తామని తెలిపారు. మార్కెట్ పోటీని ఎదుర్కొనేందుకు, నాణ్యతను పెంచేందుకు నిపుణుల ద్వారా శిక్షణ ఇప్పిస్తామని , సామాజిక మాధ్యమాల ద్వారా వీటికి ప్రచారం కల్పిస్తామని తెలిపారు.

బైట్ ... శివరాజ్ సింగ్

**DESK**

**GUJ-NITIN NABIN VISIT**

బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ మూడు రోజుల గుజరాత్ పర్యటనలో భాగంగా ఈరోజు గాంధీనగర్‌లోని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నితిన్ నబిన్ మాట్లాడుతూ... కొత్త లక్ష్యాలతో పార్టీ కార్యకర్తలు నిరంతరం క్రియాశీలంగా ఉండాలని పిలుపునిచ్చారు.

NSD

**REV. EVE. WOMEN'S-CRICKET**

మహిళల మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియాలోని అడిలైడ్ ఓవల్ స్టేడియంలో జరిగిన మూడో, చివరి టి20 మ్యాచ్‌లో భారత్ 17 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా పై విజయం సాధించింది. దీంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను భారత్ 2-1 తో గెలుచుకుంది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన భారత్ , నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 176 పరుగులు చేసింది. 177 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా , 9 వికెట్లు కోల్పోయి 159 పరుగులు మాత్రమే చేసింది.

NSD

**BS** **DP-I**
**21.02.2026**

**FUR REV PM-BRAZIL PREZ BILATERAL**

India and Brazil exchanged several agreements in different areas including digital partnership, cooperation in rare earth and critical minerals, MSME, and coastal sector in New Delhi today.

Prime Minister Narenda Modi and President of Brazil Luiz Inácio Lula da Silva held bilateral talks in New Delhi. During the meeting, they reviewed the entire gamut of bilateral relations. The two leaders exchanged views on regional and global issues of mutual interest, including cooperation in multilateral fora, reformed multilateralism, global governance and issues concerning the Global South.